కార్పొరేటర్ పర్యటన

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్‌పల్లిలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సోమవారం పర్యటించారు. డ్రైనేజీ పొంగడంతో మురుగునీరు రహదారిపై నిలిచిపోతున్నాయని.. స్థానికులు సమస్యను కార్పొరేటర్ దృష్టికి తీసుకు వచ్చారు. డ్రైనేజీ రహదారిపై పొంగిపొర్లుతుందన్న విషయాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో నాయకులు రంగస్వామి, శేఖర్ ఉన్నారు.

- శేరిలింగంపల్లి

వ్యక్తి అదృశ్యం



జగద్గిరిగుట్ట, మే 20 : ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన ఘటన జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. సంజయ్‌పురి కాలనీలో ఉండే మధు డ్రైవర్‌గా పని చేస్తాడు. అతడి తండ్రి అంజయ్యకు ఆరోగ్యం సరిగా ఉండడం లేదు. ఈ నేపథ్యంలో సమాచారం ఇవ్వకుండా అంజయ్య ఆదివారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అతడి కోసం తెలిసిన వారి వద్ద వెతికినా.. ఆచూకీ లభ్యం కాలేదు. దాంతో అతడి కుమారుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

కాలనీలో సమస్యలు పరిష్కరిస్తాం

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి వినతిపత్రం అందజేస్తున్న వివేకానంద నగర్ డివిజన్ కాలనీ వాసులు



బీఆర్ఎస్ నాయకులుతో కలిసి స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గాంధీ

మాదాపూర్, మే 20 : కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వోల్గా ప్రైడ్ అపార్ట్‌మెంట్స్, భాస్కర ప్యాలస్, శ్రీదేవి రెసిడెన్సీ, తీక్షా రెసిడెన్సీ, బాబు రెసిడెన్సీ, శ్రీకృష్ణ నివాస్ వాసులు పలు సమస్యలు, అభివృద్ధి పనులపై సోమవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. వారితో మాట్లాడిన ఎమ్మెల్యే గాంధీ డ్రైనేజీ సమస్యలు త్వరగా పరిష్కరించాలని, వరద నీరుసాఫీగా పోయేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. డ్రైనేజీ పొంగడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, యూజీడీ పైప్ లైన్లు పెద్దవి వేసి శాశ్వత పరిష్కారం చూపాలని తెలిపారు. పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడుతానన్నారు. డ్రైనేజీ పునరుద్ధరణ పనులు తక్షణమే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, అపార్ట్‌మెంట్ వాసులు, పార్టీ నాయకులు ఉన్నారు.

ఘనంగా నాగలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలో నాగ లింగేశ్వర స్వామి దేవస్థానం 6వ వార్షికోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ విచ్చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

వెస్ట్‌జోన్ కార్యాలయంలో పారిశుధ్య విభాగం అధికారులతో మాట్లాడుతున్న జడ్సీ స్నేహాశబరీష్

మెరుగైన సేవలందించాలి

శేరిలింగంపల్లి, మే 20 : పారిశుధ్య పనుల నిర్వహణలో మెరుగైన సేవలందించాలని జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి వెస్ట్‌జోన్ కమిషనర్ స్నేహా శబరీష్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లిలోని కార్యాలయంలో పారిశుధ్య విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జోన్ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు. అన్ని స్వచ్ఛ ఆటోలకు ఇండ్ల కేటాయింపు సమానంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రాంతాల్లో చెత్త డంపింగ్‌ను అరికట్టేందుకు కృషి చేయాలని సూచించారు.

వాహనాల కండిషన్ పరిశీలించాలని, అనుమతి లేకుండా పారిశుధ్య కార్మికులు విధులకు గైర్హాజరైతే ఉపేక్షించవద్దని తెలిపారు. వెస్ట్‌జోన్ పరిధిలోని వివిధ సర్కిళ్ల ఏఎంఓహెచ్‌లు, పారిశుధ్య సూపర్‌వైజర్లు (ఎస్ఎస్)లు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

కార్మికులకు అండగా బీఆర్టీయూ..

డ్రైవర్లకు జీతం డబ్బులు అందజేస్తున్న బీఆర్టీయూ నాయకుడు రవిసింగ్

బాలానగర్ , మే 20 : కార్మికులకు అండగా బీఆర్టీయూ పని చేస్తుందని బీఆర్టీయూ రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. సోమవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని బొల్లారం రెడిమిక్స్ లారీ ఓనర్స్ నవీన్‌రెడ్డి, భరత్ వద్ద పనిచేసి మానేసిన డ్రైవర్లు కైఫ్ అన్సారీ, ఇన్సాన్ అన్సారిలకు జీతం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేశాడని చేసిన ఫిర్యాదు మేరకు రవిసింగ్ రెడి మిక్స్ ఓనర్స్‌తో చర్చలు జరిపారు. వారికి రావాల్సిన జీతం రూ. 70, 000లను సదరు డ్రైవర్లకు ఓనర్స్ ద్వారా ఇప్పించారు. ఈ సందర్భంగా రవిసింగ్ మాట్లాడుతూ.. కార్మికులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, కార్మికుల పక్షాన నిలిచి వారికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ సద్వినియోగం చేసుకోండి

సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని డీసీలు రమేశ్, కృష్ణయ్య సూచించారు. సోమవారం కేపీహెచ్‌బీ కాలనీ 7వ ఫేజ్‌లోని సమ్మర్ క్యాంపులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ.. క్యాంపుల ద్వారా విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టినట్లు అవుతుందన్నారు. సమ్మర్ క్యాంపులో బాస్కెట్‌బాల్ ఆడుతున్న విద్యార్థులతో వారు చర్చించారు. మంగళవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్విజ్ పోటీల్లో విద్యార్థులు పాల్గొలని కోరారు.

- బాలానగర్

గోవా ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్‌లో మెరిసిన చందానగర్ క్రీడాకారులు

గోవాలోని మనోహర్ పరికార్ గోవా ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ 369 షోటో ఖాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గోవా ఇంటర్నేషనల్ చాంపియన్‌షిప్ -2024 నిర్వహించారు. చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియం క్రీడాకారులు ప్రతిభను చాటారు. మార్షల్ ఆర్ట్స్ కోచ్ లక్ష్మణ్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న పూజిత గోల్డ్, సిల్వర్, ప్రదీప్ గోల్డ్, సిల్వర్, శివ 2 సిల్వర్ మెడల్స్‌తో సత్తా చాటారు. పోటీల్లో దేశంలోని 16 రాష్ట్రాలు, ఇతర దేశాలకు చెందిన కరాటే క్రీడాకారులు పాల్గొన్నారు.

- కొండాపూర్

గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో తెలంగాణ క్రీడాకారులు ప్రతిభ కనబరిచారు. టోర్నమెంట్‌లో నాలుగు దేశాలు, 16 రాష్ట్రాలు పాల్గొనగా వాటిలో ప్రధానంగా హైదరాబాద్‌లోని నీయుదాలీ మార్షల్ అకాడమీకు చెందిన రవి, రాకేశ్ బ్లాక్ బెల్ట్ విభాగంలో టైటిల్ సాధించారు. పోటీల్లో పాల్గొన్న వారిలో గ్రాండ్ మాస్టర్స్ సంతోష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

- బాలానగర్

మార్షల్ ఆర్ట్స్‌తో ఆరోగ్యం.. వ్యక్తిగత రక్షణ

మోతీనగర్ పాండురంగానగర్ కాలనీలోని మినీహాల్‌లో కుంగ్‌ఫూ, మార్షల్ ఆర్ట్స్ అకాడమీ సీనియర్ మాస్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన బెల్ట్‌టెస్ట్ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ డి.కంటేశ్ మాస్టర్ పాల్గొని విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా జీవన శైలిలో మార్పులు వచ్చాయని, మార్షల్ ఆర్ట్స్ శారీరక దృఢత్వం, వ్యక్తిగత రక్షణకు దోహద పడుతాయని, ముఖ్యంగా విద్యార్థినులకు వ్యక్తిగత రక్షణ ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ భాషా, మాస్టర్ వంశీకృష్ణ, మాస్టర్ కుమార్ పాల్గొన్నారు.

- అల్లాపూర్

15 రోజులు కూచిపూడి వర్క్‌షాప్

కూచిపూడి నృత్యంలో మెళకువలు తెలుపుతున్న గురువు మంజుభార్గవి

కొండాపూర్, మే 20 : కూచిపూడి నృత్యంలో మెళకువలను నేర్పించేందుకు ప్రముఖ నాట్య గురువులు, శంకరాభరణం ఫేమ్, కళారత్న, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజుభార్గవి మాదాపూర్‌లోని శిల్పారామం ఎథినిక్ హాల్‌లో 15 రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు సోమవారం తెలిపారు. మే 20 నుంచి కొనసాగుతుందని, ఏడేండ్లు పైబడి, ఆసక్తి కలిగిన వారు 9948078459 నంబర్ ద్వారా సంప్రదించవచ్చన్నారు. నాట్య గురువులు రమణి సిద్ధి, మృత్యుంజయలు అందుబాటులో ఉంటారని, నృత్యంలో మెళకువలను అందించనున్నట్లు తెలిపారు.

హోరాహోరీగా జిమ్నాస్టిక్స్ పోటీలు

హైదరాబాద్, ఆట ప్రతినిధి: జీహెచ్ఎంసీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో భాగంగా జిమ్నాస్టిక్స్ పోటీలు హోరాహోరీగా సాగాయి. అమీర్‌పేటలోని జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన పోటీల్లో యువ జిమ్నాస్ట్‌లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. బాలికల అండర్-10 తుది పోరులో జైనా పసిడి పతకంతో మెరవగా, తవిషా, మెహ్రీన్ వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. మిగతా విభాగాల్లో సాన్వి జైన్, నందు, యువన, భవిక్, సోనాక్షి, మనన్ అగర్వాల్, మనాల్ మక్సూర్, ధృవ్, నియా వర్మ, శివన్ పతక విజేతలుగా నిలిచారు.

వరదముంపు నివారణకు చర్యలు

మల్కాజిగిరి, మే 20 : వరదముంపు నివారణకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ షిర్డీనగర్, కల్యాన్‌నగర్, సిఫిల్‌కాలనీలో బాక్స్ డ్రైన్‌లను నిర్మించి వరదముప్పు నుంచి కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడు తూ బాక్స్ డ్రైన్‌లు నిర్మించడం వల్ల వరదముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చన్నారు. కోడ్ ఉండడవల్ల నిర్మాణపనులకు ఆటంకం కలిగిందని అన్నారు. ప్రస్తుతం ఆగిన బాక్స్ డ్రైన్ నిర్మాణపనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీనగర్ కాలనీ అధ్యక్షుడు రంజిత్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి రాధారాణి, ప్రసాద్‌రెడ్డి, సాయికిరణ్ గౌడ్, సూర్యకిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కీసర, మే 20: కీసరగుట్టలోని బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ మధునాదేవి తెలిపారు. ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లిష్‌లో బోధించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకొనే వారు విద్యార్హతలు అనుభవం కల్గిన వారు ధ్రువీకరణ పత్రాలతో 27 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలుగు, హిందీ, సంస్కృతం, ఆంగ్లం, గణితం, సామాన్య, భౌతిక, వృక్ష, జంతు, సాంఘిక శాస్త్రంలో పీజీ డిగ్రీ, బీఈడీ, తత్సమాన విద్యార్హతలు కలిగి ఉండాలని సూచించారు. వివరాలకు 9866559681ను సంప్రదించాలని కోరారు.

పలు చోట్ల నేడు విద్యుత్ సరఫరా బంద్

కాప్రా, మే 20: సైనిక్‌పురి సబ్‌స్టేషన్ పరిధి 11 కేవీ విజయపురి ఫీడర్, 11కేవీ సైనిక్‌పురి పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు పనుల వల్ల మంగళవారం ఉదయం 9 నుంచి 10 : 30 గంటల వరకు సరఫరా ఉండదని విజయపురి, రుక్మిణిపురి, అయోధ్యనగర్, సైనిక్‌పురి ఈ సెక్టార్, ఏఎస్‌రావునగర్ మెయిన్ రోడ్, పాలోమి దవాఖాన పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నరేందర్ తెలిపారు. 11కేవీ సైనిక్‌పురి ఫీడర్ పరిధిలోని సైనిక్‌పురి ఏఎఫ్ ఓసీహెచ్ఎస్, వాయుపురి, సైనిక్‌పురి క్రాస్ రోడ్డు పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రీ కటింగ్ పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వివరించారు.

ఉప్పల్‌లో..

ఉప్పల్ భగాయత్ సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటెనెన్స్ పనులు ఉన్నందున మంగళవారం ఉదయం 9 నుంచి 10: 30 గంటల వరకు 11కేవీ విజయపురి ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, సాయిరాం కాలనీ, సాయిబాబా కాలనీ, హెచ్ఎండీఏ లే అవుట్, ఆరేంజ్ రియాలిటీ, బొప్పన చెరువు గుడి లేన్, సృజన స్కూల్ లేన్ ప్రాంతాల్లో సరఫరా ఉండద ఏఈ తెలిపారు. 11కేవీ ఉప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 : 30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రాఘవేంద్రనగర్, లక్ష్మారెడ్డినగర్, సూర్యనగర్, హనుమ సాయి నగర్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రాంతాల్లో సరఫరా ఉండదని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు.

పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

బాలానగర్ : అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

పుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి, డీసీఎంలో వేస్తున్న సిబ్బంది

బాలానగర్, మే 20 : కూకట్‌పల్లి ఎమ్మార్వో ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో పుట్‌పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించారు. మూసాపేట సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు తమ సిబ్బందితో కలిసి సోమవారం అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఆక్రమణలతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. పుట్‌పాత్‌ను ఆక్రమిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

సుచిత్రలో పుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత

కుత్బుల్లాపూర్, మే 20 : ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగిపోవడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కుత్బుల్లాపూర్ టౌన్‌ప్లానింగ్, అల్వాల్ ట్రాఫిక్ పోలీసులు స్పందించారు. సోమవారం సుచిత్ర చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ చౌరస్తా వరకు ప్రధానరోడ్డుకు ఇరువైపులా పుట్‌పాత్ ఆక్రమించి ఏర్పాటు చేసిన గుడారాలు, తోపుడుబండ్లు, ఫిక్స్‌డ్ డబ్బాలు, వ్యాపార సముదాయాల బోర్డులు తొలగించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ సాయిబాబా, అల్వాల్ ట్రాఫిక్ సీఐ డి.నాగేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మరింత సులభతరంగా ధ్రువ పత్రాల జారీ

సమావేశంలో పాల్గొన్న మీ సేవ కమిషనర్ రవి కిరణ్, కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, మే 20 : మీ సేవల ద్వారా జారీ చేసే ధ్రువ పత్రాలను సులభతరంగా జారీ చేయడానికి మార్పులు చేస్తున్నట్టు మీ సేవ కమిషనర్ రవికిరణ్ అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ హాల్‌లో మీ సేవ కమిషనర్ రవికిరణ్, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ చాంబర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. మండల పరిధిలోని మీ సేవ సేవ ద్వారా జారీ చేసిన వివిధ ధ్రువపత్రాలు జారీ చేసే ప్రక్రియలో ఏర్పడుతున్న ఇబ్బందుల విషయంలో కొన్ని సమస్యలను తహసీల్దార్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మీ సేవ ద్వారా జారీ చేసే ధ్రువపత్రాలు సులభతరంగా జారీ చేయడానికి మార్పులు, చేర్పులు చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో హరిప్రియ, మండల తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎండల్లో .. వానకాలం హాయ్ హాయ్ అంటూ.. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నగరమంతా చల్లబడ్డది. దీంతో నగరవాసులంతా ఎండ వేడిమి నుంచి ఊపిరి పీల్చుకున్నారు. దానిలో భాగంగా ఇందిరాపార్కులో ఉన్న కొలనులో కొందరు బోటింగ్ చేస్తుండగా..మరికొందరు సెల్ఫీలు దిగుతూ ఉల్లాసంగా గడుపుతున్నారు.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలానగర్ , మే 20 : 11 కేవీ విద్యుత్ మరమ్మతు పనులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని బోయిన్‌పల్లి సెంట్రల్ బ్రేక్‌డౌన్ (సీబీడీ) ఏడీఈ పణ్యాల శ్రీనివాస్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఉదయం 9 నుంచి 10 గంటల వరకు అలీ కాంప్లెక్స్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలు, 11 నుంచి 12 గంటల వరకు కళింగ ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలు, మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు విమల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలు, సాయంత్రం 4 నుంచి 5 గంటలవరకు సత్యసాయి ఎన్‌క్లేవ్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

బాలాజీ నగర్‌లో..

11 కేవీ ఇందువిల్లా అపార్ట్‌మెంట్ ఫీడర్ పరిధిలోని లోధా సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాలో మంగళవారం ఉదయం 9 : 30 నుంచి 11 గంటల వరకు , ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 7వ ఫేజ్ పరసర ప్రాంతాల్లో 33/11 కేవీ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు 11కేవీ పుల్లారెడ్డి ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శంకర్ తెలిపారు.

PUBLIC NOTICE

GENERAL PUBLIC is hereby informed that Sri KODURI NAGARAJU, S/o. Koduri Meenaiah, R/o. 49-141, Cherukupally Colony, Chintal, Hyderabad. It is relevant to state that My client has purchased the below mentioned schedule of the property vide Sale Deed No. 14545/2018, Dated 02-07-2018 from G Bikshapathi and in turn the same was purchased from Y Padmavathi, W/o. Y Srinivas Rao, vide Document **No. 12955/2013, Dated 23-08-2013** and in turn same was purchased vide Sale Deed No. 1585/2012, Dated 09-02-2012 and that my client has lost his Original link Document i.e., Registered Sale Deed No. 1585/2012, Dated 09-02-2012 while travelling. If any person/s, institution etc. have any objection claim title over the below mentioned schedule property, they are hereby called upon to approach the undersigned with all Documentary proof within 10 days from the date of this publication, otherwise Bank will further proceed with the process of the loan and any claims objections thereafter will not be entertained and will be deemed void.

SCHEDULE OF PROPERTY

All that the House No. 49-141, Land admeasuring 135 Sq.yds. or 112 86 Sq.mtrs. with plinth area of 400 Sft. (R C C), situated at Cherukupally Colony, Quthbullapur Village under Quthbullapur GHMC Circle, Medchal-Malkajgiri District and bounded by North: 18 Ft. wide Road, South: Neighbours House, East: Neighbours House, West: 30 Ft. wide Road.

Sd/- **For M/s. Jaya Associates**
Office: 2-12-66, Padmashali Kalyana Mandapam, IInd Floor, West Marredpally, Secunderabad-500 026,
Email: jayaassociates@outlook.com
Mob: 9293942778, Ph: 040-48540633.